ద్రావిడ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం డి.మాబుని ఆధ్వర్యంలో "ఆధునిక కాలంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో వచ్చిన మార్పులు" అన్న అంశంపై రెండు రోజుల యు.జి.సి జాతీయ సదస్సును ఎమెనో భవనంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్శిటీ రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య జి.బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ... ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మనిషి జీవన శైలిని మార్చివేసిందని పేర్కొన్నారు. సదస్సు సంచాలకురాలు డి.మాబుని మాట్లాడుతూ.. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో మార్పులు చాలా తొందరగా వస్తున్నాయని, వాటికి అనుగుణంగా కొత్త టెక్నాలజీ నేర్చుకోవాలని సూచించారు. సదస్సుకు విచ్చేసిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత మూర్తి మాట్లాడుతూ.. చిత్రాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలోని అభివృద్ధిని గురించి తెలియజేశారు. ఈ సదస్సులో డీన్ ఆచార్య సి.వరదరాజులునాయుడు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.ఎస్.ఎ.బాబు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




